


# దేవరతో తెలుగులోకి జాన్వీ ఎంట్రీ

జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర' సినిమాతో బాలీవుడ్ ముద్దుగుమ్మ అతిలోక సుందరి శ్రీదేవి గారాల పట్టి జాన్వీ కపూర్ ఈ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి, సౌత్ సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతోంది. 2018లో దడక్ అనే హిందీ చిత్రంతో సినిమాల్లోకి ఆరంగేట్రం చేసిన ఈ చిన్నది ఓ పది చిత్రాల వరకు నటించింది కానీ రావాల్సినంత గుర్తింపు దక్కించుకోలేక. ఒక్క హిట్ కొట్టలేక పోయింది. తన అందాలతో బాలీవుడ్‌లో నిత్యం వార్తల్లో నిలుస్తూ వచ్చిన ఈ సుందరి ఛాన్సులు దక్కించుకోవడంలో కాస్త వెనుకబడిరది. అయితే తాజాగా ఈ అమ్మడు తెలుగు సినిమాల వైపు దృష్టి పెట్టడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చల్లోకి వచ్చింది. ఈ క్రమంలో ఎన్టీఆర్‌తో నటిస్తున్న సినిమా కాకుండా రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేస్తూ హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా దేవర సినిమా నుంచి ఎన్టీఆర్, జాన్వీలపై చిత్రీకరించిన చుట్టమల్లే పాటను రెండు వారాల క్రితం విడుదల చేయగా సోషల్ మీడియాలో సునామీ సృష్టిస్తోంది. అంతేకాదు యూ ట్యూబ్‌లో ఈ పాట ఇప్పటికే 7 కోట్లకు పైగా వ్యూస్ దక్కించుకుని సరికొత్త రికార్డులను తిరగరాస్తూ ఓ సరికొత్త చరిత్రను లిఖిస్తోంది.

# మిస్టర్ బచ్చన్ అందరూ మెచ్చేలా ఉంది

## సోషల్ మీడియా విమర్శలను పట్టించుకోను



దర్శకుడు హరీశ్ శంకర్ 'మిస్టర్ బచ్చన్' సినిమాకు వచ్చిన టాక్‌పై స్పందించారు. సినిమాలో మంచిని పట్టించుకోకుండా, ఒక్క పాయింట్‌ను ఆధారంగా విమర్శించడం కరెక్ట్ కాదన్నారు. అలాంటి వారినీ, ఆ విమర్శలను పట్టించుకోవలసిన అవసరం లేదన్నారు. 'సోషల్ మీడియాలో ట్రోల్స్ నాకు కొత్తేమీ కాదు. అలానే సోషల్ మీడియా మాత్రమే నా జీవితం కాదు. నేను ఆకాశం లాంటి వాడిని. ఉరుము వచ్చినా.. పిడుగు వచ్చినా ఇలానే ఉంటా. నా వ్యక్తిత్వం అలాంటిది అన్నారు. 'గతంలో రవితేజ నటించిన కొన్ని సినిమాలకు వచ్చిన స్పందనలు నన్ను నిరాశపరిచాయి. కానీ, ఆ దర్శకుల మీద లేని అటాక్ నాపై జరిగింది. కొందరు ఉద్దేశపూర్వకంగానే నన్ను టా□`గ్గం□ట్ చేసి నెగెటివ్‌గా ప్రచారం చేస్తున్నారు. ఇందులోని ఒక డ్యాన్స్ మూమెంట్‌ను ప్రధానంగా తీసుకుని విమర్శిస్తున్నారు. కానీ, ఇందులో మంచి డైలాగులు చాలా ఉన్నాయి. వాటిని పట్టించుకోవడం లేదు. 'కట్నం తీసుకొని కాపురం చేసే మగవాడు వ్యభిచారం చేసినట్లు లెక్క' అని రాశాను. దాన్ని పక్కన పెట్టేశారు. ఆ డైలాగు అమ్మాయిలకు చాలా నచ్చిందని నాకు ఫోన్ చేసి చెప్పారు. అలాగే హీరో ఓ సందర్భంలో హీరోయిన్‌తో 'నీకు నా ప్రేమ అర్థమయ్యేవరకు నిన్ను కదిలించను' అంటాడు. అమ్మాయిలు ఏ విషయంలోనైనా 'నో' చెబితే వాళ్ల నిర్ణయాన్ని గౌరవించాలనే ఉద్దేశంతో ఆ డైలాగు రాశాను. దీని గురించి కూడా ఎవరూ మాట్లాడలేదు. మంచిని పక్కనబెట్టి వాళ్లకు సౌలభ్యంగా ఉన్న వాటిని తీసుకుని విమర్శించే వాళ్లను పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని అన్నారు. వాటిలో ఉన్న కామన్ పాయింట్స్ నోట్ చేసుకున్నా. ఈ సినిమాపై అందరూ రాసిన రివ్యూలు చదివాను. సినిమా ఎలాఉందనే దానిపై మొదటిరోజే నిర్ణయం తీసుకోవడం సరైన పద్ధతేనా? సినిమా ఎలా ఉందని టీజర్, ట్రైలర్, పాటల ఆధారంగా ప్రేక్షకులు ఓ నిర్ణయానికి వస్తారు. జిక్కీ పాటలో లిరిక్స్ ఎంతోమంది ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సినిమా కోసం టికెట్ కొని వచ్చిన ప్రతిఒక్కరి నిర్ణయాన్ని నేను గౌరవిస్తాను అన్నారు.







# కంగువతో పోటీ పడనున్న వెట్టయాన్

ఇండియన్ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్'. తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ అగ్రనటుడు అమితాబ్ బచ్చన్, మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీని మొదట 2024 దసరా కానుకగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడిరచిన విషయం తెలిసిందే. అయితే తేదీని మాత్రం అనౌన్స్ చేయలేదు. ఇప్పుడు తాజాగా తేదీని కూడా ఖరారు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు వెల్లడిరచారు. అయితే ఇదే రోజున కోలీవుడ్ నుంచి మరో పెద్ద సినిమా రాబోతుంది. తమిళ స్టార్ నటుడు సూర్య శివ కాంబోలో కంగువ అనే సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే ఇదే రోజున ఇప్పుడు రజినీకాంత్ వేటగాడు కూడా రాబోతుంది. దీంతో దసరా రోజు బిగ్ ౖ□ట్ జరుగనున్నట్లు తెలుస్తుంది.



# బ్రహ్మా ఆనందం గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుడగా.. రాఖీ పండుగ సందర్భంగా మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తే.. హీరో దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్నట్లు తెలుస్తుంది. మరి ఆ దరిద్రం నుంచి హీరో బయటపడ్డడా లేదా అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు ఆగాల్సిందే. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ గ్లింప్స్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. ఈ సినిమాను డిసెంబర్ 06న విడుదల చేయననున్నారు మేకర్స్. ఇక ఈ గ్లింప్స్ చివరిలో బ్రహ్మానందం పంచెకట్టులో మాస్ ఎంట్రీ ఇచ్చాడు.

# పాత్రకున్న ప్రాధాన్యతను బట్టే నటిస్తా

## కొన్ని సినిమాల రిజెక్షన్‌పై కంగనా రనౌత్

అక్షయ్ కుమార్, రణ్‌బీర్ కపూర్ సినిమాలను తాను రిజెక్ట్ చేయడానికి గల కారణాన్ని చెప్పుకొచ్చారు బాలీవుడ్ నటి కంగనా రనౌత్. స్టార్ హీరో సినిమాలైనా తన పాత్ర నిడివి ఎక్కువ ఉంటేనే నటిస్తానని కంగనా రనౌత్ తేల్చి చెప్పారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'బాలీవుడ్‌లో టాప్‌లో ఉన్న హీరోల సినిమాల్లో నటించని కథానాయికలు ఎక్కువ రోజులు ఇండస్ట్రీలో కొనసాగలేరని అనుకుంటారు. కొందరు అలా క్రియేట్ చేసేశారు. కానీ, నేను చాలామంది స్టార్ హీరోల సినిమాలను రిజెక్ట్ చేశాను. బాలీవుడ్‌లో నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. అగ్రశ్రేణి నటిగా గుర్తింపు తెచ్చుకోవాలంటే స్టార్‌డమ్ ఉన్న హీరోలతో కలిసి నటించాల్సిన అవసరం లేదని నిరూపించాను. ఆ సినిమాల్లో స్త్రీ పాత్రలు కేవలం కొన్ని సన్నివేశాలు, పాటలకే పరిమితం చేశారు. అలాంటి పాత్రలు అయితే కచ్చితంగా నేను చేయనని చెప్పేశా. బాలీవుడ్‌లో ఉన్న ఖాన్స్ అందరూ నాతో స్నేహంగా ఉంటారు. ఎప్పుడూ తప్పుగా ప్రవర్తించలేదు.<అయినా పాత్రల నిడివి తక్కువ ఉందని వాళ్ల సినిమాలు తిరస్కరించా. నా తర్వాత ఈ రంగానికి రాబోయే మహిళలకు దిశానిర్దేశర చేయాలనుకుంటున్నా. ఇండస్ట్రీలో ఏ ఖాన్, కపూర్ కుటుంబాలు మనకు విజయం తెచ్చిపెట్టవు. హీరోపై హీరోయిన్ సక్సెస్ ఆధారపడి ఉంటుందనే అపోహను వదిలేయండి' అని అన్నారు.